శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## బిపిసిఎల్ పైప్ లైన్ అలైన్మెంట్ మార్చాలంటున్న కృష్ణాపట్నం గ్రామస్తులు



**ముత్తుకూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** కృష్ణాపట్నం పంచాయితీలో బిపిసిఎల్ పెట్రోల్ లైన్‌కు అనుమతి ఎవరిచ్చారు, వారి ఇష్టానుసారంగా పెట్రోల్ నిర్మాణాన్ని చేపట్టారని, ఊరి మధ్య వెళ్తున్న భారత్ పెట్రోలియం పైప్ లైన్ అలైన్మెంట్ మార్చాలంటూ గ్రామస్తులు శుక్రవారం బిపిసిఎల్ ప్రతినిధులతో ఖరాఖండిగా తెలిపారు. ఎన్ని సార్లు చెప్పినా బిపిసిఎల్ ప్రతినిధులు తమ ఇష్టానుసారంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు బిపిసిఎల్ ప్రతినిధులను నిలదీశారు. ఇప్పటికే చుట్టు పక్కల పరిశ్రమల వల్ల నానా ఇబ్బందులు పడుతున్నామని ఈ పరిశ్రమ వల్ల గ్రామానికి ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అలైన్మెంట్‌ను మార్చేవిధంగా బిపిసిఎల్ ప్రతినిధులు చొరవ చూపాలని స్థానిక శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తామని బిపిసిఎల్ ప్రతినిధులకు గ్రామస్తులు తెలిపారు. ఒక వేళ పైపు లైన్ మీ ఇష్టప్రకారం వేసుకోవాలంటే గ్రామాన్ని తరలించి వేసుకోవాలని లేనిపక్షంలో గ్రామస్తులంతా పోరాడడానికి సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వప్న, గ్రామస్తులు, బిపిసిఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ప్రజల హక్కుల కోసం పోరాడిన పోరాట యోధుడు పూలే అని కొనియాడారు. వెనుకబడిన వర్గాల సాధికారత కోసం పూలే చేసిన కృషి ప్రపంచానికే ఆదర్శమని అదనపు ఎస్పీ అన్నారు.

## జర్నలిస్టులపై దాడులు,అక్రమకేసులను అరికట్టాలంటూ కొవ్వొత్తుల ర్యాలీ




**నెల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త-విద్య :** జర్నలిస్టుల పై ఇటీవల దాడులు, అక్రమ కెలుసు పెరిగిపోతున్నాయని, వెంటనే వాటిని అరికట్టాలని ఏపీయుడబ్ల్యూజే నేతలు డిమాండ్ చేసారు.పల్నాడులో జరిగిన సంఘటనలో విలేకరులపై, డెస్క్ సిబ్బంది పై పోలీసులు పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం నెల్లూరు గాంధీ బొమ్మ సర్కిల్ వద్ద ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులపై వేధింపులు కేసులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వార్తలు ప్రచురించినంత మాత్రాన పోలీస్ కేసులు పెట్టడం తగదని వారన్నారు. వార్తల్లో ఏవైనా ఇబ్బందికరమైన విషయాలు ఉంటే తగిన విధంగా స్పందించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ముఖ్య భూమిక పోషిస్తున్న పత్రికలను విలేకరులను అక్రమ కేసుల ద్వారా వేధించడం తగదన్నారు. అక్రమ కేసుల్ని తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్. ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు వల్లూరు వెంకటేశ్వర్లు,కార్యదర్శి మస్తాన్ రెడ్డి,కోశాధికారి హనోక్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రమేష్ బాబు,కార్యవర్గ సభ్యులు గుణ్ణం ప్రతాప్,సామ్నా అధ్యక్షుడు సుబ్బారావు,ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, కోశాధికరీ సునీల్ గవాస్కర్, సహాయ కార్యదర్శిలు ఎనోష్,జాషువా తదితరులు పాల్గొన్నారు

## నేడు ఇంటర్ పబ్లిక్ పరీక్షా ఫలితాల విడుదల



**నెల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త-విద్య :** 2024-25 విద్యాసంవత్సరానికి నిర్వహించిన ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను నేడు ఉదయం 11 గంటలకు బోర్డు ఉన్నతాధికారులువిడుదల చేయనునాన్నరని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులుపేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ఇంటర్ ప్రథమ,ద్వితీయ రెండు సంవత్సరాలకు చెందిన ఫలితాలు ఒకేసారి విడుదల చేయటం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఫలితాలను ఇంటర్‌నెట్‌తోపాటూ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మనమిత్ర వాట్స్ అప్ యాప్‌ద్వారా కూడా పొందవచ్చున్నారు. ఇందుకోసం 9552300009 నెంబర్స్‌ను ఫోన్‌లోసేవ్ చేసుకుని హాయ్ అనే మెసెన్‌ను యాప్‌లో పంపిచి ఫలితాలను పొందవచ్చున్నారు.

## సంగం ఎంపిడిఓ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి



**సంగం ఏప్రిల్ 11 ప్రభాతవార్త** సంగం ఎంపిడిఓ కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ షాలేట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు.ఈకార్యక్రమంలో డ్వామా పిడి గంగాభవానీ, విజిలెన్స్ అధికారి రాజ్యలక్ష్మీ, కార్యలయ సిబ్బంది, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్నానదిలో పడి వ్యక్తి మృతి



**సంగం ఏప్రిల్ 11 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో పెన్నానదిలో పడి ఒ వ్యక్తి మృతి చెందాడు. బేరికట్ట సమీపంలో పెన్నానదిలో పడి నెల్లూరుకి చెందిన నక్కల బుజ్జిబాబు అనే యువకుడు మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్దలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఏప్రిల్ 11, ప్రభాత వార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 0 క్యూసె క్కుల వంతున వరద ప్రవాహం నమోదై ంది. జలాశయం పూర్తిసా మర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 52.603 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి100, పెన్నా డెల్టాకు 30 , కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.776మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- బీసీల సంక్షేమానికి ఎన్డీఎ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది..
- నామినేటెడ్ పదవుల్లో బీసీ వర్గాలకు ప్రాధాన్యత
- త్వరలో మెగా డిఎస్సి.. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ యువతకు ఉచిత శిక్షణ
- రూ.5.27 కోట్లుతో నెల్లూరులో బీసీ భవన్ పూర్తికి చర్యలు
- బిసీల స్వయం ఉపాధికి సబ్సిడి రుణాలు, ఆదరణ 3 పథకం అమలు
- జిల్లాలో 500 మంది బీసీ యువతకు రూ. 11.4 కోట్ల సబ్సిడీ రుణాలు
- రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి





**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** బీసీల సంక్షేమం, రాజకీయ ప్రాధాన్యతకు ఎన్డీఎ కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, పలువురు బీసీ నాయకులు, అధికారులు హాజరయ్యారు. తొలుత మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి మంత్రి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించా రు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో జయంతి వేడుకలను ప్రారంభించారు. జిల్లాలో 500మంది బీసీ యువతకు స్వయం ఉపాధిపథకాల కింద రూ.11.4 కోట్ల సబ్సిడీ రుణాల మెగా చెక్కును మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ యావత్ భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు పూలే అని, ఆయన గొప్పగొప్ప ఆలోచనలతో దేశంలో అట్టడుగున వున్న ప్రజలకు మేలు చేకూరేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆ మార్గదర్శి చూపిన బాటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తూ పేద వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నట్లు చెప్పారు. విద్యతోనే పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని, ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వాలు విద్యకు పెద్దపీట వేస్తున్నాయని చెప్పారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కూడా గ్రామీణ ప్రాంత ప్రజల అభ్యున్నతి, విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ఆలోచన చేస్తూనే వున్నాయని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి కూడా విద్యను అందించాలనే లక్ష్యంతో తమ ఎన్డీఎ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఈ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నూతన విద్యావిధానం అమలుకు అనేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో కూడా విద్యాభివృద్ధికి జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేకంగా శ్రద్ధపెడుతున్నారని, ఎలాంటి కార్యక్రమాలు అమలుచేయాలో కూడా తాము చర్చించినట్లు మంత్రి చెప్పారు. తన నియోజకవర్గమైన ఆత్మకూరులో బాలికా విద్యకు పెద్దపీఠ వేస్తూ అనేక గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరం నుంచే బీసీ బాలికల జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

**బీసీల సంక్షేమమే లక్ష్యంగా పెద్దఎత్తున కార్యక్రమాలు: మంత్రి ఆనం :** ఎన్డీఎ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీలకు అండగా వుంటూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. బీసీ ప్రొటెక్షన్ యాక్ట్ రూపొందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. చేనేత వర్గాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. హ్యాండ్‌లూమ్స్ కార్మికులకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్ వాడే కార్మికులకు నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. బీసీల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి కార్యకలాపాలకు చేయూతనందించేందుకు వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. 2025 - 26 సంవత్సరంలో రూ.896 కోట్ల సబ్సిడీ కోసం బడ్జెట్‌లో కేటాయించినట్లు చెప్పారు. ఆదరణ పథకం 3 ద్వారా వివిధ చేతివృత్తుల వారికి పనిముట్లు పంపిణీ కోసం ఆదర ణ3 పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. 2025 - 26లో ఆదరణ 3 పథకం కోసం రూ.వెయ్యికోట్లు కేటాయించినట్లు చెప్పారు. పిఎం సూర్యఘర్ పథకం ద్వారా రెండు కిలోవాట్ల కెపాసిటీ రూ.1.20లక్షలు విలువ గల సోలార్ ప్యానల్స్‌ను కేంద్రప్రభుత్వం 60వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేలు సబ్సిడితో అందిస్తుందని చెప్పారు. కేవలం రూ.40వేలు మాత్రమే లబ్ధిదారులు ఖర్చుపెడితే జీవితాంతం ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకుంటూ, మిగులు విద్యుత్‌ను ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రతినెలా లబ్ధిదారుని ఖాతాకు నగదు జమచేస్తుందన్నారు. బీసీ యువత ఉద్యోగ అవకాశాల పెంపుదల కోసం బీసీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటుచేసి ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. సివిల్ సర్వీసు ఉద్యోగాలు, ఇతర ఉన్నత ఉద్యోగాలు పొందేలా ఈ స్టడీ సర్కిళ్లు ఉపయోగపడుతున్నాయన్నారు. అలాగే త్వరలో నిర్వహించనున్న మెగా డిఎస్సి పరీక్షల్లో విజయం సాధించేలా బీసీ యువతకు రాష్ట్రంలోని 26 జిల్లాలో జిల్లాకు 220మంది చొప్పున 5720మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డిఎస్సి కోచింగ్‌ను ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 47 కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. మూడునెలల శిక్షణ అనంతరం రూ.6200విలువ గల కుట్టుమిషన్‌ను ఉచితంగా అందించి మహిళలు స్వశక్తితో జీవించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు.

**- జాయింట్ కలెక్టర్ కె కార్తీక్** మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆదర్శ భావాలను భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా ప్రతిఏటా ఆయన జయంతిని ఘనంగా నిర్వహించుకున్నట్లు చెప్పారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగాలని, సామాజిక న్యాయంతోనే అట్టడగు వర్గాల అభ్యున్నతి సాధ్యమని నమ్మి జీవితాంతం పేదవర్గాల కోసం పనిచేసిన మహానేత పూలే అని, ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ పయనించి భవిష్యత్ తరాగలకు ఆ మహనీయుని గొప్ప భావాలు అందించాలని ఈ సందర్భంగా జేసీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, ఎస్సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాసులు, పలువురు బీసీ సంఘనాయకులు, బీసీ సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం



**నెల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త-వైద్యం** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు సాగుతున్నాడని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న మహాత్మజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలే దంపతుల విగ్రహాలకు మంత్రి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామనారాయణరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి, భారతదేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త మహాత్మజ్యోతిరావు పూలే అని కొనియాడారు. పూలే ఆశయ సాధనే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. నగరంలోని పూలే ఐలాండ్‌ను మరింత అభివీద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింగ్ కలెక్టర్‌లు పాల్గొన్నారు.

## బెజవాడ గోపాల్‌రెడ్డి పార్కువద్ద చలివేంద్రం ప్రారంభించిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ




**బుచ్చి ఏప్రిల్ 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని బెజవాడ గోపాల్‌రెడ్డి పార్కువద్ద చలివేంద్రాని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం టౌన్‌లో మరో 4 చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వేసలో దాహం తీర్చుకోవడం కోసం చల్లిటి నీరు దొరికతే ప్రజలు చాలా సంతోషిస్తారని అన్నారు. నిత్యం మండలంలోని ప్రజలు తహసిల్దారు కార్యాయలం వద్దకు, వైద్యశాలకు వస్తుంటారు. అందరు వాటర్‌బాటిల్స్ కొని తాగలేరు. అందువల్ల ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. దాతలు స్వచ్ఛంద సంస్దలు ముందుకు వచ్చి వేసవి సందర్భంగా పేదలకు ఉపయోగపడే విధంగా ప్రజలకు దాహోర్తిని తీర్చాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, కత్తినాగరాజు,. కత్తి శ్రీదేవి, టిడిపినాయకులు శ్రీకాంత్‌రెడ్డి,ఏఇలు వెంకటేష్, పూజితాతోపాటు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## శోభయాత్ర నిర్వహణపై సమన్వయ సమావేశం



**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** ఏప్రిల్ 13 న నెల్లూరులో జరగనున్న శోభయాత్ర నిర్వహణపై మత పెద్దలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య సమన్వయ సమావేశం శుక్రవారం జరిగింది. జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించిన అడిషనల్ యస్.పి. శోభయాత్ర నిర్వహణ తేది, మార్గం,జరుగనున్న విధానంను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం లేకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. సున్నిత విషయం గనుక కులమతాలకు అతీతంగా సామరస్యం పాటించాలని సూచించారు. ఎవరి మనోభావాలు ఇబ్బంది కలగకుండా ఇరువురు సంయమనం పాటించాలని సూచనలు చేశారు. ఇరు మత పెద్దలు ఒకరికొకరు సహకరించుకుంటామని హామీనిచ్చారు. అన్ని మతస్థులు, ప్రజలు, భక్తులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టౌన్ డిఎస్పి సింధు ప్రియ, రూరల్ డిఎస్పి గట్టమనేని శ్రీనివాసరావు, ట్రైనీ డిఎస్పి శివ ప్రియ, టౌన్ పోలీసు అధికారులు, రెవిన్యూ అధికారులు, హిందూ, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగ వుంచుకోవాలి



**కావలి రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** గ్రామాలను చెత్తలేకుండ పరిశుభ్రంగ వుంచుకోవాలని కావలి ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి తెలిపారు.కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గ్రామ పంచాయతీలోఇంటింటికి చెత్తను సేకరించే కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీదేవి పాల్గొని చెత్తబుట్టను పంపిణిచేశారు. అనంతరం ఆమె మాట్లాడారు.తడిచెత్త పొడి చెత్త వేర్వేరుగ ప్రతిరోజు ఇంటివద్దకు వచ్చే పంచాయతి గ్రీన్ అంబాసిడర్‌లకు అందజేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఇన్‌చార్జ్ విస్తరణాదికారి షేక్ అబ్దుల్ సమద్,పంచాయతి కార్యాదర్శి గీత,గ్రీన్ అంబాసిడర్‌లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి




**(గుమ్మలదిబ్బ) కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు సెక్టార్ పరిధిలోని గుమ్మలదిబ్బ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని అదేవిధంగా అంగన్‌వాడీ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గుమ్మలదిబ్బ పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## భారతీయ సామాజిక కార్యకర్త , మేధావి జ్యోతిరావు పూలే



**కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** బాలికల కోసం మొట్టమొదటి పాఠశాలను 1848 సంవత్సరంలో పూణేలో స్థాపించిన సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని తహసీల్దార్ నిర్మలానందబాబా కొనియాడారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆ మహాత్ముని జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన ధీనజన బాంధవుడు, సమసమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన మేధావి అయనే అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, సుధా, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## మా పాఠశాలను మార్చడానికి వీలు లేదు



**కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** కోవూరులోని పంచాయతీ ఆఫీస్ సమీపంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఇక్కడే 1 నుంచి 5వ తరగతి వరకు ఉంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రస్తుతం ఈ పాఠశాలలో 1,2 తరగతులు ఏర్పాటు చేసి మిగిలిన 3,4,5 తరగతులను ఇక్కడి నుంచి రాను పోను కిలోమీటర్ దూరంలో ఉన్న వేరే పాఠశాలకు కలుపుతున్నారని, దీనికి మేము అంగీకరించమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అధికారులు తప్పనిసరిగా ఈ ప్రాంతంలోనే 1 నుంచి 5వ తరగతి వరకు పాఠశాల ఉండేలా సహకరించాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తల్లిదండ్రులు లిఖితపూర్వకంగా అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు ఉన్నారు.

## చేతులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ఇనమడుగు కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులతో పాటు తల్లిదండ్రులు కూడా తప్పనిసరిగా తమ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చేతులు ఎలా పరిశుభ్రం చేసుకోవాలో చిన్నారులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే తద్వారా క్రిములు ఆహారం రూపంలో లోనికి వెళ్లి వివిధ రకాల వ్యాధులు సోకే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని చేతులు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు లత, ఉషా, శ్రీలక్ష్మి, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## ఎంఎండీపీ కిట్స్ పంపిణీ



**కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఫైలేరియా సోకిన వారికి ఎంఎండీపీ కిట్స్‌ను ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వేసుకోవడమే కాకుండా ఈ బోధకాలు మరింత వ్యాప్తి చెందకుండా ఆయింట్‌మెంట్‌లను తప్పనిసరిగా వాడుకోవాలన్నారు. అనంతరం ఫైలేరియా కిట్స్‌ను వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్‌కే ఇలియాజ్, ఏఎన్ఎం రమణమ్మ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## పౌష్టికాహారం తీసుకోకపోతే కాన్పులు కష్టమవుతాయి




**( పడుగుపాడు),కోవూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోకపోతే కాన్పులు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళినగర్ గిరిజన కాలనీలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పౌష్టికాహారంపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న బలవర్ధకమైన పౌష్టికాహారంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో దొరికే ఆకుకూరలు, కోడిగుడ్లు, పాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉంటే కాన్పు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. ఈ సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా జ్యోతి రావ్ పూలే జయంతి



**బిట్రగుంట ఏప్రిల్ 11 (ప్రభాతవార్త) :** అణగారిన వర్గాల కోసం, మహిళల హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు జ్యోతి రావ్ పూలే అని మండల టిడిపి కన్వీనర్ ఎం. నాగేశ్వరావు పేర్కొన్నారు. మండల టిడిపి కార్యాలయం లో శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య అందరికీ అందాలన్న విశ్వాసంతో మొదటి అమ్మాయిల పాఠశాలను ప్రారంభించిన శ్రేష్ఠుడు. తన భార్య సావిత్రిబాయి పూలేని ఉపాధ్యాయురాలిగా తీర్చిన మేధావి. కుల వ్యవస్థను ఎదిరించిన ధైర్యవంతుడు. మనుషుల్లో మానవతా విలువలు నింపిన మార్గదర్శి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, కోదూరు వెంకటేశ్వర్లు రెడ్డి, ఏలూరు శ్రీనివాసులు రెడ్డి, దేవరాల తిరుపతి, ఎస్.కె. రెహమాన్, గుండ్లపల్లి శ్రీనివాసులు, పోతుల శ్రీనివాసులు, శివ కోటయ్య మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**రాపూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం రాపూరులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల పార్టీ ఆధ్యక్షుడు దూడల పెంచలయ్య ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశం గర్వించదగ్గ గొప్ప సంఘసంస్కర్త జ్యోతి రావు పూలే అని వారు కొనియాడారు. బడుగు బలహీనుల అభ్యున్నతికి ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని వారు తెలిపారు. అటువంటి మహానియుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ఆధ్యక్షుడు దూడల పెంచలయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సామర్ల జయసింహా, మండల ఉపాధ్యక్షుడు కరిపం సుబ్రమణ్యం, నాయకులు కనుపూరు శ్రీనివాసులు, బీజేవైఎం ఆధ్యక్షుడు ఎలికంటి ప్రదీప్ రెడ్డి, అట్టి గోపాల్ తదితరులున్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**సీతారామపురం ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను స్ధానిక మండల పరిషత్ కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, ఎంపిడిఓ ఎం.బాస్కర్‌లు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ 11 సూత్రల కమీటి సభ్యులు కలివెల ఎలిషా కుమార్ మాట్లాడుతు మన దేశంలో కుల వివక్షకు వ్యతిరేఖంగా నవసమాజం కోసం పోరాడిన బహుజన తత్త్వ వేత్త సామాజిక ధార్మికుడు నవసమాజ నిర్మాణ అభినవ గాంధీ మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటు దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యచరణ ఎంతో మహోన్నతమైనదని అన్నారు. సమాజంలో కుల లింగ వివక్షకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సమాజిక ఆర్ధిక సమున్నతికి బాటలు పడాతాయని పూలే ఆలోచన విధానాన్ని పూర్తిగా తీసుకొని అనునిత్యం జ్యోతిరావు పూలేని స్మరించుకుంటు నవభారత నిర్మాణానికి నాంది పలికేలా ప్రతి ఒక్క భారతీయుడు ముందుకు అడుగులు వేయాలన్నారు. మహాత్మా జ్యోతిరావు సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యాక్షులు బొగ్గవరపు రత్నం, సర్పంచ్‌లు దుర్గాప్రసాద్‌యాదవ్ ఆదెయ్య, నాయకులు ఎడమ ప్రవీణ్, సింగాల నాగేష్, శేఖర్, దళితనాయకులు నేలటూరు జాషువా, ఎంఆంపిఎస్ మండలాద్యక్షులు కిరణ్‌కుమార్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా విద్యార్థుల ఎదురుచూపు



**ఉదయగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో ఇంటర్ పరీక్షలు ఇటీవల పూర్తయిన విషయం తెలిసిందే. మొత్తం 53,200 మంది పరీక్షలు రాశాయి. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 28,176 మంది కాగా సెకండ్ ఇయర్ విద్యార్థులు 25024 మంది ఉన్నారు. వీరి భవితవ్యం శనివారం ఉంది. దీంతో విద్యార్థుల్లో ఉత్కంఠ నెలకొంది. శనివారం 11గంటల పైన వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు.

## గ్యాస్ ధర తగ్గించాలని ఉదయగిరిలో ఆందోళన

**ఉదయగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిలిండర్‌ని కార్యాలయం ముందు ఉంచి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ధరలను పెంచడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘసంస్కర్తగా చరిత్రలో నిలిచిపోయిన జ్యోతిరావుపూలే
## కలయిక విజ్ఞానకేంద్రం బాధ్యులు



**కావలి, ఏప్రిల్11 ప్రభాతవార్త :** సంఘసంస్కర్తగా జ్యోతిరావుపూలే చరిత్రలో నిలిచిపోయారని కావలి కలయిక విజ్ఞానకేంద్రం బాధ్యులు కొనియాడారు. కావలి కలయిక విజ్ఞానకేంద్రంలో శుక్రవారం జ్యోతిరావుపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. పూలే దంపతుల చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విజ్ఞానకేంద్రం కన్వీనర్లు జి.రాంప్రసాద్, యిలింద్రలావణ్య, అడ్వైజర్ చాకలికొండ శారద, ఎస్.రామచంద్రయ్య, సింగయ్య, లలిత, పవన్‌కుమార్, విద్యాసాగర్, సాయిప్రసాద్, రజనికాంత్‌లు పాల్గొని పూలే సేవలను కొనియాడారు. మహిళలకు విద్యాబుద్ధులు నేర్పడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు.

**-వేసవి ప్రత్యేక శిక్షణాశిబిరం...** కలయిక విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో వేసవి ప్రత్యేక శిక్షణాశిబిరాన్ని ఈ నెల 24వ తేదీనుంచి ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ఐదు సంవత్సరాల పిల్లల నుండి పదవ తరగతికి వచ్చిన బాల, బాలికలకు సమ్మర్‌క్యాంప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో పాటలు, డ్యాన్సులు, చిత్రలేఖనం, అందమైన చేతివ్రాత, స్పోకెన్ ఇంగ్లీషు, గణితం, సైన్సు తరగతులను నిర్వహిస్తామని కలయిక విజ్ఞానకేంద్రం బాధ్యులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటలవరకు వివిధ అంశాలపై తర్ఫీదు, సాయంత్రం నిపుణులచేత ఇండోర్ గేమ్స్‌లో శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహాత్మజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**వింజమూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అట్టడుగు వర్గాల విద్యా ప్రదాత మహా త్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను వింజమూరులో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కారా ్యలయంలో జిల్లా తెలుగుదేశం కార్య నిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు , బలహీన వర్గాల వారికి చదువు నేర్పించాలని ఉద్దేశంతో ముఖ్యంగా శూద్రులు అంటరాని వారికి మహిళల కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి చదువులు నేర్పిన విద్యాదాత మహాత్మజ్యోతిరావుపూలే అన్నారు. స్త్రీలు విద్యావంతులు కావాలని అందుచేత మొట్టమొదటిగా తన సతీమణి సావిత్రిబాయి పూలేని చదివించి మొట్టమొదటి స్త్రీ ఉపాధ్యాయురాలిగా చేసి అనేక మంది మహిళలను విద్యావంతులుగా చేసిన గొప్ప వ్యక్తిగా మహనీయునిగా పేర్కొన్నారు. కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కలిగించి వారి హక్కుల కోసం పోరాడే సాధికారిక కల్పనకు కృషి చేసిన గొప్ప సామాజిక సంస్కర్తగా పేరుపొందారన్నారు. ఈ కార్యక్రమంలో నీలం పెరుమాళ్ళ గంగపట్ల వెంగయ్య, కోదూరు నాగిరెడ్డి దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, కొండపల్లి వెంకటేశ్వరనాయుడు, కృష్ణయ్య, ఏగినేని నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించి రాయితీలు పొందండి

**అల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** అల్లూరు నగర పంచాయతీ కి చెల్లించవలసిన ఇంటి పన్ను మరియు ఖాళీ స్థలం బకాయిలు 2024-25 ఆర్థిక సంవత్సరము గాను పన్నులపై వడ్డీ 50 శాతం రాయితీతో ఒకేసారి చెల్లించుటకు మరియు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను చెల్లించవలసిన ఇంటి పన్ను మరియు ఖాళీ స్థలము పన్నులను ఐదు శాతం రాయితీతో ఒకేసారి చెల్లించుటకు ఆఖరి తేదీగా ఏప్రిల్ 30 2025 వరకు రాష్ట్ర ప్రభుత్వం వారు అవకాశం కల్పించారని ఈ అవకాశాన్ని అల్లూరు నగర పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకొని నగర పంచాయతీ అభివృద్ధికి సహకరించవలసిందిగా నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు

## 16న మండల సమావేశం

**కలిగిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** ఈనెల16నకలిగిరి మండల సర్వసబ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని యంపిడిఓ ప్రత్యూష ఓ ప్రకటనలో తెలిపారు. 16న జరిగే సమావేశానికి అందరూ ప్రజా ప్రతినిదులతోపాటు ప్రతిశాఖనుండి అధికారులు తప్పక హాజరవ్వాలన్నారు. వేసవి దృష్యా ప్రజలకు తాగునీటి సౌకర్యాలు, జాతీయ ఉపాదిహామీతదితర అంశాలపై సమీక్షలు జరుగుతాయని యంపిడిఓ తెలిపారు.

## యంపిడిఓ కార్యాలయంలో జ్యోతీ రావుపూలే జయంతి వేడుకలు

**కలిగిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** సామాజిక సంఘసంస్కరర్త, బలహీనవర్గాల ఆశాజ్యోతి జోతీరావుపూలే జయంతివేడుకలు శుక్రవారం కలిగిరిలోఘనంగా జరిగాయి. కలిగిరిలోని యంపిడిఓ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో యంపిడిఓ ప్రత్యూష జ్యోతీరావుపూలే చిత్రపటానికి పూలమాలలువేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన ఈసమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికోసం చేసిన పాటుపడిన విదానంగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అదికారులు, నాయకులు పాల్గొన్నారు.

## నోషనల్ ఖాతాల మార్పును సద్వినియోగం చేసుకోండి



**జలదంకి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** జలదంకి మండలంలో భూముల నోషనల్ ఖాతాల మార్పు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవా లనితహసిల్‌దార్ ప్రమీల కోరారు. పైఆదికారుల ఆదేశాలనేపద్యంలో ఈచర్యలు తీసుకు ంటున్నామని రెవెన్యూ భూములకు సంబందించిన రికార్డులలో నోషనల్ ఖా తాల నమోదు, వివాదాలులేని పట్టా భూములకు రెగ్యులర్ నోషనల్ ఖాతా ఇవ్వ దానికి తగుపత్రాలు సమర్పించాలని విజ్ఞప్తిచే శారు. భూముల క్రయ, విక్రయాలు, పట్టాదార్ పాసుపుస్తకాల మంజూరులలో ఇబ్బందులు ఎదుర్కొ ంటున్న కర్షకుల కడగండ్లు తొలిగించేందుకు ఇది ఎంతగానో దోహద పడుతు ందని తహసిల్‌దార్ వివరించారు. కావున రైతులు సహకరించాలని ఆమె కోరారు.

## అంగన్‌వాడి కేంద్రంలో పోషన్ పఖ్వాడ



**జలదంకి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** జలదంకి మండలం గట్టుపల్లి సెక్టార్ పరిధిలోని చింతల పాళెంమైన్ అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం పోషన్ పఖ్వాడ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగ పిల్లలు, తల్లులకు చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. కలిగే ప్రయోజనాలను వివరించారు. గర్భవతులు, బాలింతలు. కిశోరబాలికలకు అనిమి యగూర్చి తెలియజేశారు. అనంతరం గృహసందర్శన ద్వార తల్లులకు అంగన్‌వాడీలలో అందించే కార్యక్ర మాలగూర్చి కూలంకుషంగ తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ కె రాజేశ్వరి, కార్యకర్త వి కామేశ్వరమ్మ , తల్లులు, పిల్లలు, హెల్పర్‌తదితరులు పాల్గొ న్నారు.

## శ్రీఅభయాంజనేయస్వామి వారికి క్షీరాభిషేకం



**వింజమూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** వింజమూరుఓలని యర్రబల్లిపాలెం నందు వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామివారి ఆలయ సమీపంలోవేంచేసి యున్న ఏకశిలశ్రీ అభయాం జనేయ స్వామి వారికి శుక్రవారం 41 రోజుల ప్రతిష్ఠ కార్యక్ర మాన్ని పురస్కరించుకుని పాలాభిషేకం నిర్వహిం చారు. జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి ధర్మపత్ని సుజాతమ్మ కుమారుడు కృష్ణ కిరణ్‌రెడ్డి ధర్మపత్ని వసంత, మనుమళ్లు భవిష్ కృష్ణారెడ్డి, కృషిత్ కృష్ణారెడ్డి ఉభయకర్తలుగా ఈ కార్యక్ర మాన్ని జరిపించారు. స్వామివారికి పాలాభిషేకం తో పాటు సుగంధ ద్రవ్యములు తదితరాలతో అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి అభిషేక కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని కనులారా తిలకించి స్వామివారి కరుణాకటాక్షములకు పాత్రులు అయ్యారు. తీర్ధ ప్రసాదాములు స్వీకరించి పునీతులయ్యారు.

## మహిళాసంక్షేమానికి పెద్దపీట : సీడీపీవో శర్మిష్ఠ



**వలేటివారిపాలెం ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని కందుకూరు సీడీపీవో శర్మిష్ఠఅన్నారు. శుక్రవారం మండలంలోని అత ్తంటి వారిపాలెంలో 7వ జాతీ యపౌష్టిక వారోత్స వకార్యక్రమం జరిగింది. స్ధానిక సూపర్‌వైజర్ సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తల్లి పిల్లలు, బాలింతలు, గర్ భవతులు, కిషార్ బాలికలు తదితర మహిళల సంక్షేమం నిమిత్తం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలువురు గర్భవతులకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసం చేయించారు. పారిశుధ్యం మరియు అనీమియాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌సునీత, సైంటిస్టు నిహారిక, అంగన్‌వాడీ సిబ్బంది రాధ, భారతి, మనోహర, ధనలక్ష్మి, ప్రసన్న, హైమావతి, టీచర్లు బారతిలక్ష్మి, ఆషా వరలక్ష్మితోపాటు పలువురు పాల్గొన్నారు.

## నందిసేవ ఉత్సవంలో సంగమేశ్వరుడు



**సంగం ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలోని కామాక్షితాయి సమేత సంగమేశ్వరుని బ్రహ్మోత్సవాలలో భాగంగా నందిసేవ ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం పడమటిపాళెం గ్రామం నుండి స్వామివారికి గ్రామస్తులు పెద్ద ఎత్తున బాణాసంచిని కాలుస్తు ఉత్సవ సామాగ్రిని తీసుకొని వెళ్లారు. అనంతరం స్వామి వారు గ్రామోత్సవం కన్నులపండగగా నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి ఉత్సవం ముందు ఏర్పాటు చేసిన జ్యోతిలో భక్తులు పెద్ద ఎత్తున కర్పూరం వెలిగించారు. పడమటిపాళెం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ గునుపూడిగిరి, కమీటి సభ్యులు పర్యవేక్షించారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



ముత్తుకూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తహశీల్దార్ స్వప్న మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. పూలే చేసిన కృషి ఫలితంగా ఈరోజు సమాజంలో బీసీ వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, సమానత్వంతో అన్ని హక్కులు పొందుతూ సమాజంలో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లిలో వైద్య విద్యార్థులకు వైద్యంపై అవగాహన




**బుచ్చి ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆద్వర్యంలో కుటుంబ ఆరోగ్య దత్తత కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య,హెడి గోవిందు ఆద్వర్యలో 175 మంది వైద్య విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. వైద్య విద్యార్థులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంనంతరం డాక్టర్ ఖాదర్ వలీ మీడియాతో మాట్లాడుతు వైద్య విద్యార్థి చదువుకునే దశలో ప్రజలతో ఎలా మమేకం కావాలనేది దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈకార్యక్రమం ద్వారా అటు విద్యార్థులకు గ్రామ ప్రజలకు ఉయోగంగా ఉంటుందని చెప్పారు. ఒక్కో విద్యార్థి ఐదు కుటుంబాలను దత్తత తీసుకున్నారు. వైద్య విద్యార్థులు ఇంటింటికి తిరిగి చిన్నపాటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అత్యవసర పరిస్థితులు ఉంటే జిల్లా మరియు మండలలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స అందజేయడం జరుగుతుందని అన్నారు. వైద్య విద్యార్థులు ప్రజలకు వైద్యశాలకు అనుబంధ వారదిలా పనిచేస్తారని తెలిపారు.ప్రాధమిక దశలోనే వైద్యం ఎలా అందించాలో విద్యార్థులకు అవగాహన వస్తుందన్నారు. ఈకార్యక్రమానికి సహకరించిన పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, ఎంపిటిసి వినయ్ నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. పెనుబల్లి పంచాయితీ పరిధిలోని ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వైభవంగా సంగమేశ్వరుని రావణాసేవ ఉత్సవం



**సంగం ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** సంగంమేశ్వరుని బ్రహ్మోత్స వాలలో భాగంగా స్వామి వారు రావణాసేవ ఉత్స వంలో స్వామి వారు భక్తులకు దర్శనమి చ్చారు.స్వామి వారిని గజమాలలతో అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని స్వామి వారిని దర్శించుకున్నారు.బాజాభజంత్రీల మద్య స్వామి వారి రావణాసేవ ఉత్స వం కన్నుల పండుగగా జరిగాయి.

# ఏపిఎన్ జిజి ఓస్ భవనంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంత వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** నెల్లూరు ఏ పి ఎన్ జి జి ఓస్ భవనం నందు భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు సంఘ సేవకుడైన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జిల్లా ఏ పి ఎన్ జి జి ఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు ప్రసంగించారు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సత్య శోధక సమాజాన్ని స్థాపించారని,ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడని 1848లో బాలికల కోసం పాఠశాలను స్థాపించి తన భార్య సావిత్రితో బాలికలకు పాఠాలు బోధించేలా చేసారని 1853 లో వితంతు మహిళలు అనాథ శిశువులు కోసం సేవాసదనం ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామకృష్ణ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెంచలయ్య ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ సంయుక్త కార్యదర్శులు రాజేంద్ర ప్రసాద్ విజయకుమార్ కృష్ణ కుమార్ నెల్లూరు నగర అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి కార్యదర్శి మార్కండేయులు మహిళా కన్వీనర్ నవోదయ సురేష్ శంషుద్దీన్ మధు చెంచయ్య కోటేశ్వర రెడ్డి రాధ మల్లిఖార్జున మురళి రమేష్ బాబు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావ్ పూలే



**నెల్లూరు సిటీ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** బీసీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి కార్యక్రమము స్థానిక నెల్లూరు నగరం మినీబైపాస్ పూలేబొమ్మ సెంటర్ నందు బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఉల్లిపాయల మురళి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం పాటుపడిన అహోన్నత వ్యక్తి పూలే అలాగే భారత దేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆనాడు బాల్యవివాహాలు అరికట్టడంలో ఆయన చేసిన పోరాటం చాలా గొప్పది , వితంతువులను వారి భర్త చనిపోతే వారిని కూడా చితిలోవేసి ఖననం చేసేవారు అటువంటి కార్యక్రమాలను అడ్డుకొని వాటిని వివరించేవాడు అందరూ సమాజంలో సమానం అని బోధించేవాడు , అలాగే ఆరోజుల్లో ఆడపిల్లలని ఇంటి నుండి బయటికి పంపేవారు కాదు అంతుబట్టని రోజుల్లో కూడా వారి సతీమణికి విద్యాబుద్ధులు నేర్పి మహిళా అందరూ చెదువుకునే విధంగా అందరికీ విద్య బుద్దులు నేర్పిన మాతృమూర్తి సావిత్రి బాయూ పూలే ..కేంద్ర ప్రభుత్వము జ్యోతిరావుపూలే కి భారత రత్న ఇవ్వాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వని జ్యోతిరావు పులే దంపతుల జీవిత చరిత్రని పాఠ్యపుస్తకాలలో చేర్పించాలని డిమాండ్ చేస్తున్నాం .ఈ కార్యక్రమములో బీసీ విద్యార్థి జిల్లా నాయకులు మహేష్ రాజు ,సుధీర్ యాదవ్ రవి,విజయ్,అర్షద్,సైజుక్,నాయబ్ ,తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావుపూలే జయంతికి మెగా రక్తదాన శిబిరం



**కావలి, ఏప్రిల్11 ప్రభాతవార్త :** మహాత్మ జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకుని బిసి ఐక్యతాభవన్ సహకారంతో బ్లడ్‌వారియర్స్ టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం కావలి ఏరియావైద్యశాలలో మెగారక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 40 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కావలి మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులోని జ్యోతిరావుపూలే విగ్రహానికి పూల మాల లువేసి నివాళులర్పించారు. జ్యోతిరావుపూలే చిత్రపటానికి జనసేనపార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో బిసి ఐక్యతాభవన్ ప్రధానకా ర్యదర్శి చిన్ని వరప్రసాద్‌రావు, సౌత్‌సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్‌సంఘ్ సహాయకార్యదర్శి ముక్కు మురళి మోహన్, బిసి ఐక్యతాభవన్ రాష్ట్ర గౌరవ అద్యక్షుడు ఉరిటి గోవిందు, ఏరియా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పద్మావతి, రక్తకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయవాణి, డాక్టర్ కర్నాటి రోహిత్, బ్లడ్ వారియర్స్ టీమ్ సభ్యులు వినయ్‌కుమార్, మహ్మద్ అబ్దుల్ ఆలీం, షేక్.ఖరీర్‌బీ, సోమిశెట్టి బ్రహ్మయ్య, మాలమహానాడు రాష్ట్ర అద్యక్షులు దాసరి శివాజీ, వైద్యశాల అభివృద్ధికమిటి డైరక్టర్ పొబ్బ సాయివిఠల్, సేవాసంస్థల గౌరవ అద్యక్షులు షేక్.ఖాదర్‌బాష, రోటరిక్లబ్ కార్యదర్శి మొగల్‌సలీంబేగ్, వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది పాల్గొని జ్యోతిరావుపూలే సేవలను కొనియాడారు.

# మిరియం వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బుర్రా



**ఉలవపాడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం చాకిచర్ల గ్రామానికి చెందిన మిరియం శ్రీనివాసులు ఏకైక కుమారుడు తిరుమల వెడ్స్ వసంతలక్ష్మీ వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ ముఖ్య అతిధిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# రీ సర్వేకు ప్రతి ఒక్కరైతు సహకరించాలి



**ముత్తుకూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్ట్‌లో భాగంగా ముత్తుకూరు మండలం కృష్ణపట్నం రెవిన్యూ గ్రామంలో త్వరలో చేపట్టనున్న రీ సర్వే పై అవగాహన కల్పించేందుకు గ్రామంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తహసీల్దార్ స్వప్న, రీసర్వే డిప్యూటి తహసీల్దార్ కె.శ్రీనివాసులు, మండల డిప్యూటి సర్వేయర్ అనురూప్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్లు తో పాటు గ్రామ పెద్దలు నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్వప్న మాట్లాడుతూ త్వరలో కృష్ణపట్నం గ్రామంలో ప్రారంబించనున్న రీ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కృష్ణపట్నం గ్రామంలో ఉన్నటువంటి భూ సమస్యలు రీ సర్వే నందు పూర్తి స్థాయిలో పరిష్కరించబడుతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ ఉమా, సర్వేయర్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళావిద్యకు కృషిచేసిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్11 ప్రభాతవార్త :** సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి మహిళా విద్యకు విశేషకృషి చేసిన సంఘసంస్కర్త మహాత్మా జ్యోతి రావుపూలే అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో పట్టణ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిరావుపూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి. కావలి పట్టణ మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులోని జ్యోతిరావుపూలే విగ్రహానికి ఆయన పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బహుజన చైతన్యదీప్తి, వివక్షతలపై పోరాడి నవతరానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. సమాజంలో కులవ్యవస్థ నిర్మూలన, స్త్రీ, పురుషులకు సమాన హక్కులకోసం ఎంతగానో పోరాడిన సామాజిక యోధుడు పూలే అన్నారు. అట్టడుగువర్గాల ఆత్మగౌరవ పోరాటానికి విద్యను ఆయుధంగా అందించిన పూలే మహాశయులు ఆశయసాధనకు కృషిచేయడం మనందరి బాధ్యత అన్నారు. కావలి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాద్యక్షుడు, ప్రముఖ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, టిడిపి మహిళా పట్టణ అద్యక్షురాలు అర్షియాబేగం, కావలి ఏరియావైద్యశాల అడ్వైజరి కమిటి డైరక్టర్ ఆత్మకూరి నాగలక్ష్మి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**పొదలకూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** పొదలకూరు మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పొదలకూరులోని నెల్లూరు రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే భవనం వద్ద పూలే జయంతిని పురస్కరించుకొని మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఊకోటి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ దళిత గిరిజన బలహీన వర్గాలు పేదల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా రాజ్యాధికార సాధనకి కృషి చేయాలని పూలే అంబేద్కర్‌కి సూచించారు. ప్రాచీన యుగంలో బుద్ధుడు ఆధునిక యుగములో మహాత్మ జ్యోతిరావు పూలే నాకు గురువులని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారని ఆయన తెలియజేశారు. భారత జాతికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్రలోని పూణె నగరంలో జన్మించారని, చిన్ననాటి నుంచి అగ్రవర్ణాల అహంకారానికి గురైయ్యేవాడని, జ్యోతిరావు పూలే చిన్ననాటి నుండి చదువుపట్ల అమితమైన ఇష్టం చూపేవాడు. ఏడేళ్ల వయసులో మరాఠా పాఠశాలలో చేరారని, ఇది సహించలేని అగ్రవర్ణాల వారు పూలే కుటుంబాలపై దాడి చేసే వారని, శూద్రులు చదువుకుంటే కరువు కాటకాలు వర్తిస్తాయని, ధర్మం నశించి పోతుందని వాపోయేవారని తెలియజేశారు. ప్రజల కోసమే జన్మించి ప్రజల కోసమే శ్రమించి ప్రజల కోసమే అమరులైన జ్యోతిరావు పూలేని దేశ ప్రజలు మహాత్ముడని, గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తున్నారని తెలియజేశారు. పూలే జన్మదిన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సాధికారత దినోత్స వంగా ప్రకటించి అధికారికంగా జయంతి వేడుకలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నామని బీసీ సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు మండల ఉపాధ్యక్షులు, తుమ్మల శ్రీనివాసులు, పముజుల శంకరయ్య, కోవూరు వెంకటేశ్వర్లు మాడా రాదయ్య, నరసయ్య, బత్తురి మురళి, విశ్రాంత ఉద్యోగస్తులు పిచ్చయ్య, మస్తానయ్య, పైడాకుల సుధాకర్, కారంపూడి మోహన్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళోద్దారణకు జ్యోతిరావు పూలే : తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, విడవలూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** సామాజిక విప్లవకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్త్రీ విద్యను ప్రోత్స హిద్దాం, బాల్యవివాహాలు అరికడదాం పోరాడి, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్దారణకు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే అని తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయనను స్మరిస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దాల కిందటే స్త్రీ విద్యను ఆవశ్యకతను తెలిపారు. అంతేకాకుండా అంటరానితనం రాజ్యమేలుతున్న రోజుల్లో మనుషుల వివక్ష ను రూపుమాపటానికి స్త్రీ విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను సమాజానికి తెలుపుతూ తన సతిని సతీమణిని మహిళల విద్యకు ఉపాధ్యాయునిగా మార్చి బోధించిన సంఘసంస్కర్త ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. అంతేకాకుండా బాల్య వివాహలను అరికట్టడంలోనూ వితంతు పునర్వివాహాలను ప్రోత్స హించడంలోనూ శ్రమ అహర్నిశలు పోరాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సారంగపాణి, ఆర్ ఐ సునీల్ రెడ్డి, రీ సర్వేడిటీ అరుణ్, ఏ ఎస్ ఓ గాయత్రి, సీనియర్ అసిస్టెంట్ మస్తాన్, జూనియర్ అసిస్టెంట్ అశ్విన్, వీఆర్వోలు కె.సుబ్బయ్య, సిహెచ్.వెంకటేశ్వర్లు, ఆర్. శ్రీనివాసులు, దాసు, ప్రసాద్, యు.సురేష్, సుబ్రహ్మణ్యం, సిబ్బంది ప్రసన్న, చింత సునీల్, మస్తాన్ పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలేకి ఘననివాళి



**నెల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త-విద్య :** జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతి రావుపూలే జమంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఇందులో బాగంగా పార్టీ కోర్ కమిటి సభ్యుడు నూనెమల్లిఖార్జున యాదవ్, పార్టీ నాయకులతో కలిసి నగరంలోని స్దానిక మినిబైపాస్‌లోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్బగా వారు మాట్లాడుతు సమాజంలో అంటరాని తనం, కులవివక్షతను అరికట్టేందుక పూలేదంపతులు చేసిన సేవలు భావితరాలకు స్ఫూరిదాయకమని, జనసేన పార్టీ పూలే ఆశయసాధనకోసం పాటుపడుతుందన్నారు. తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు తాము అనేక సేవా కార్యక్రమాలను చేపటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ లు సమాజంలో అసమానతలు రూపుమాపేందకు కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అన్నీ విదాలా అభివృద్ధిచేసే సత్తా కూటమి ప్రభుత్వానికి మాత్రమే ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, అనుదీప్‌రెడ్డి, నాయకులు సుదామాదవ్, వర్షాచలం రాజేష్, పోలయ్య, పవన్, వెంకట్, నరహరి, శ్రీకాంత్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలు



**విడవలూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు మండల సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం అలుపెరగని పోరాటం చేసి స్త్రీ విద్య కోసం చేసిన సేవలను మహిళా శక్తికరణకు పునాది అన్నారు. అంతకుముందు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, టైపిస్ట్ పద్మ, ఎం సి ఓ సుభాషిని, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది ప్రేమ్ కుమార్, శ్రీను, రహిమాన్, అటెండర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మర్రిపాడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మర్రిపాడు మండల పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9నుండి మధ్యాహ్నం 1గంట వరకు సబ్‌స్టేషన్లలో విద్యుత్ నిర్వహణ, మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు. కావున గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# మహాత్మ జ్యోతిరావ్ పూలే బాట ఆచరణీయం



**ఆత్మకూరు,ఏప్రిల్11,ప్రభాతవార్త:** విద్యనే ఆయుధంగా మలచి మహిళల సాధికారతకోసం , బడుగు, బలహీన వర్గాల సర్వతోము ఖాభివృద్ధికోసం పాటుపడిన మహాత్మ జ్యోతిరావ్‌పూలే బాట ఆచరణీయమని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావ్‌పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాటాల్డతూ అణగారిన వర్గాల అభ్యున్నతికోసం అహర్నిశలు కృషి చేశారన్నారు.మహిళా విద్యకు ఆద్యుడు పూలే అని, ఆయన చూపిన మార్గమే ఈనాటికి మూలాధారంగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, వైపిపి పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, పలు మండలాల వైసిపి కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వెలుగు కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు




**బుచ్చి ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని పట్టణంలోని వెలుగు కార్యాలయం వద్ద ఏపిఎం శ్రీదర్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వెలుగు ప్రాజక్టు డైరక్టర్ నాగరాజకుమారి విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వెలుగు కార్యాలయంలో వివోలతో సమావేశం నిర్వహించారు. మండల సమైక్యలోని పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్బంగా పిడి మాట్లాడుతు వేసవి దృష్ట్యా ప్రజలకు వడదెబ్బ కు గురికాకూడదని ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సేంద్రియ వ్యవసాయం ఎలా జరుగుతుందో వాటిలో మహిళల పాత్ర ఏవిధంగా ఉండాలో అవగాహన కల్పించారు. ప్రజలు ఆనారోగ్యల బారిన పడకుండా సహజ సిద్ధమైన ఆహారపద్దార్దాలను తయారు చేసుకోవచ్చు అనేదానిపై పలు సూచనలు చేశామన్నారు. యాన్యవల్ క్రెడిట్ లైవ్లీ హుడ్ యాక్షన్ ప్లాన్ రెడి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని పొదుపు సంఘాల మహిళలకు రుణ సదుపాయ ఏవిధంగా జరుగుతుందో అనే దానిపై చర్చించామన్నారు. పొదుపు సంఘాలలోని మహిళలకు వారి అవసరాల నిమిత్తం రుణాలు మంజూరు చేయించే విధంగా విఓఎలు చొరవ తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సురేంద్ర, వెలుగు సిసిలు,విఓఏలు పాల్గొన్నారు.

# సంఘసంస్కర్త, సామాజిక విప్లవకారులు జ్యోతిరావుపూలే



**కావలి, ఏప్రిల్11 ప్రభాతవార్త :** బలహీనవర్గాల ఆశాజ్యోతి, సామాజిక విప్లవకారులు, సంఘసంస్కర్త, విద్యావేత్త జ్యోతిరావుపూలే అని బిసిఈఎఫ్ నేతలు కొనియాడారు. కావలి పట్టణ మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులోని జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలువేసి శుక్రవారం నివాళులర్పించారు. వేములపాటి మాధవ మాట్లాడుతూ జ్యోతిరావుపూలే జయంతిరోజున ఇంతమంది బిసి మిత్రులు పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన ఆశయాల సాధనలో పయనించాలన్నారు. కావలి డివిజన్ బిసిఈఎఫ్ బాధ్యతలు టి.నర్సింహారావుకు అప్పచెప్పడం జరిగిందన్నారు. ఇకనుండి ఆయన ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్‌బాష, రాజేంద్ర, తోట వెంకటేశ్వర్లు, సిహెచ్ ప్రసాద్, రామకృష్ణ, సుధాకర్‌రావు, బి.శ్రీను, బిసి ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక నాయకులు పాల్గొన్నారు.

## సమసమాజంకోసం పోరాడిన మహనీయులు జ్యోతిరావుపూల్కే బిజెపి నేతలు



**కావలి, ఏప్రిల్11 ప్రభాతవార్త:** సమసమాజంకోసం పోరాడిన మహనీయులు, మహాత్మ జ్యోతిరావుపూలే అని బిజెపి నేతలు కొనియాడారు. కావలి పట్టణ మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులోని జ్యోతిరావుపూలే విగ్రహానికి బిజెపి కావలి 1వ పట్టణ అద్యక్షులు మందా కిరణ్‌కుమార్ అద్యక్షతన పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, కావలి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యం, బెల్లంకొండ మాల్యాద్రి, జియస్‌టి సభ్యుడు అమరా వెంకటసుబ్బారావు, వాయిగండ్ల వెంకటసుధీర్, సుందరశెట్టి సుజి, గుడిపల్లి ప్రసన్నకుమార్, కోడూరు మురళికృష్ణ, మందా శ్రీనివాసులు, మర్రిబోయిన అనిత, తూమాటి తిరుపతిస్వామి, మట్ట మల్లికార్జున, నాగుసూరి ప్రదీప్, ఉప్పాల ఎల్లయ్య, మణిదీప్, రాకేష్, నెల్లూరు సుభాష్, తదితరులు పాల్గొని మాట్లాడారు. జ్యోతిరావుపూలే ఆశయాలసాధనలో అందరూ పయనించాలని భారత ప్రధాని నరేంద్రమోడి జ్యోతిరావుపూలే ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నారన్నారు. మహిళావిద్యకు విశేషకృషిచేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు.

# మహాత్మ జ్యోతిరావుపూలేకి ఘననివాళి



**నెల్లూరు,ఏప్రిల్11 ప్రభాతవార్త-విద్య :** మహాత్మ జ్యోతిరావు పూలే జంతి సందర్బగా అంతర్జాతీయ మానవహక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మదీనా వాచ్స్ చైర్మన్ హాజీ ఇంతియాజ్ శుక్రవారం నగరంలోని స్దానిక మినీబైపాస్‌లోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వర్ణ,కుల , లింగ వివక్షపై పోరాటాలు చేపట్టి ప్రపజలను చైతన్య వంతులను చేసిన మహనీయులు జ్యోతి రావు పూలే దంపతులని కొనియాడారు. పూలే దంపతుల ఆశయ సాధనకు యువత పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** నూతన జిల్లా పరిషత్‌కార్యాలయంలో భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమ కారుడు సంఘసేవకుడైన మహాత్మాజ్యోతి రావు పూలే జయంతి వేడుకలు, జడ్పీ సీఈవో విద్యారమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించిన చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సామా జిక సంస్కర్త,బీసీల ఆరాధ్యదైవం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పూలే చిత్రపటానికి వైఎస్ఆర్సిపి జిల్లా బీసీ నాయకులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నివాళులర్పించారు. మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి, మహిళా విద్యావ్యాప్తికి పూలే చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకులు, కార్య కర్తలతో కలిసి జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. పూలే చేసిన కృషి ఫలితంగా ఈరోజు సమాజంలో బీసీ వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, సమానత్వంతో అన్ని హ క్కులు పొందుతూ సమాజంలో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. అదే స్ఫూర్తితో వైయస్ జగన్మో హన్‌రెడ్డి నా ఎస్టీ, ఎస్సీ, నా బీసీ, నా మైనారిటీ అని వారందరినీ ముందుకు తీసుకురావాలని ఆలోచనతో అనేక సంక్షేమ ఫలాలు అందించిన విషయం మనందరికీ తెలిసిందేనన్నారు. ఇదే వరవడితో భవిష్యత్తులో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ద్వారా మరింత మెరుగ్గా బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభం



**ఆత్మకూరు, ఏప్రిల్11, ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జెఆర్‌పేటలో ఇటీవల నూతనంగా నిర్మించిన డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ కార్యాలయాన్ని శుక్రవారం ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ట్రస్ట్ కార్యాల యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన ట్రస్ట్ నిర్వాహకులు , వైఎస్ఆర్‌సిపి డాక్టర్ వింగ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్-డాక్టర్ హారిక దంపతులకు శుభాభినందనలుతెలిపారు. పేదలకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డాక్టర్ ప్రణీత్ మాజీ ఎమ్మెల్యేమేకపాటి విక్రమ్‌రెడ్డిని, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిలనుశాలువాలతోసత్కరించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహానికి నివాళులర్పించిన సోమిరెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త – వైద్యం** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి మాజీ శాసనమండలి సభ్యుడు సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ణ, కుల, లింగ వివక్షపై పోరాటం చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా సమాజానికి జ్యోతిరావు పూలే అందించిన సేవలను అందరం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే



**నెల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త – వైద్యం** దేశంలో ఏ ఉద్యమం గురించి మాట్లాడుకున్నా తొలిగా గుర్తుకొచ్చే ఉద్యమకారుడు జ్యోతిరావుపూలే అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, శాసనమండలి సభ్యుడు, తెలుగుదేశం పార్టీమాజీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర అన్నారు. శుక్రవారం తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ నందు జరిగిన మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకల్లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, టీడీపీ రాష్ట్ర నాయకులు రాజు నాయక్‌లతో కలిసి ఏపీ శాసనమండలి సభ్యులు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారు చేసిన సేవలను గుర్తు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ స్వాతంత్రం రాక మునుపే సమాజంలోని పీడిత, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన వ్యక్తి జ్యోతి రావుపూలే. మహిళలు, వితంతువులకు విద్య, వైద్యం అందుబాటులో ఉండాలని, వారికి సమాన హక్కులు కావాలని పోరాడిన మహనీయులు జ్యోతిరావుపూలే మరో రెండేళ్లలో 75వ స్వాతంత్ర్య వేడుకలకు దేశం సిద్ధమవుతున్నా విద్య, ఉపాధి, రిజర్వేషన్ ఉద్యమాలు సాగుతూనే ఉన్నాయి. కానీ వందేళ్ల క్రితమే వాటిపై పోరాడిన ఘనత జ్యోతిరావు పూలేకు దక్కుతుందన్నారు. అట్టడుగు వర్గాలకు విద్యతో, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించినప్పుడే వారిలో చైతన్యం నిండి, ఉపాధి అవకాశాలు పొందుతారని పూలే తరలిచారని ఆయన పేర్కొన్నారు. ఉత్తర భారతంలోనే కాదు, తమిళనాడులో సామాజిక ,ఆర్థిక, రాజకీయ చైతన్యనికినాంది పలికిన వివి నాయకర్‌తో కలిసి ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన ఆదర్శనీయుడని కలిపారు. మహ త్మజ్యోతిరావుపూలే అంబేద్కర్‌స్ఫూర్తితో 43 సంవత్సరాల క్రితం ఎన్టీఆర్ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని వివరించారు. వారి మహోన్నత ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు నారాచంద్రబా బునాయుడు, నారా లోకేష్ శ్రమిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, వెనుకబడినవర్గాలకుఅండగా నిలుస్తున్నారని ఆయనవెల్లడించారు.

## పార్కిన్సన్స్ వ్యాధిపై అవగాహన తప్పనిసరి




**నెల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త–వైద్యం** నాడీరుగ్మతలలో ఒకటైన పార్కిన్సన్స్ (వణుకుడు) జబ్బుపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి న్యూరాలజి విభాగాధిపతి డాక్టర్ బింధుమీనన్ అన్నారు. ప్రపంచ పార్కిన్సన్స్ నివారణ దినోత్స వాన్ని పురస్కరించుకుని శుక్రవారం నగరం లోని అపోలో ఆసుపత్రిలో రోగులకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిందు మీనన్ మాట్లాడూత ప్రపంచ వ్యాప్తంగా వేగంగా నాడీ రుగ్మతలు పెరుగుతున్నాయన్నారు. అందులో భాగమైన పార్కిన్సన్స్ వ్యాధి సోకిన వారు చేతులు, మెడ, తల నిరంతరం కదిలిస్తూ ఉంటా రన్నారు. చేతులు వణుకుతుంటాయన్నారు. కదలిక మందగించడం, సమతుల్యత దెబ్బతిని పడిపోవడం ఆహారం, నీరు తీసుకునేటప్పుడు పట్టుకోల్పోవడం లాంటి లక్షణాలతో ఇబ్బంది పడుతుంటారన్నారు. ఇలాంటి వారు శారీరక, మానసిక, సామాజిక భావోద్వేగాలకు గురియై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. భారతదేశంలో ఈ వ్యాధి వేగంగా పెరగుతుందన్నారు. అందువల్ల ప్రారంభ దశలోనే దీనిని గుర్తిస్తే జబ్బు పెరగకుండా అరికట్టవచ్చున్నారు. పార్కిన్సన్స్ కలిగిన వారిపై కరుణ చూపడం అందరి కర్తవ్యం అన్నారు. ఈ జబ్బును నియంత్రణలో ఉంచేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో అపోలో ఆసుపత్రి డైరక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, న్యూరాలజిస్టు డాక్టర్ రష్మీ, డాక్టర్ ముత్తరాజు శివశంకర్, ఆసుపత్రి యూనిట్ హెడ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నడికుడి..శ్రీకాళహస్తీ రైల్వే లైను నిర్మాణంపై ఆర్‌డిఓ గ్రామసభ

**రాపూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** నడికుడి..శ్రీకాళహస్తి రైల్వే లైను నిర్మాణంపై భూములు కోల్పోతున్న నిర్వాసితులతో నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి నాగ సంతోష్ అనుషా గ్రామ సభను శుక్రవారం నిర్వహించారు. రాపూరులోని మండల సమావేశ మందిరంలో రైల్వే లైను నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులతో ఆమె మాట్లాడారు. 2018 నుండి ఈ రైల్వే నిర్మాణ పనులు మందకోడిగా సాగుతున్నాయన్నారు. 2018లో పరిహారం అందించినప్పటికి కొంత మంది రైతులు పరిహారం తీసుకోలేదన్నారు. అటువంటి మొత్తం రూ. 4 కోట్లు బ్యాంకులో డిపాజిట్ వుందన్నారు. రైతులు వెంటనే వారికి రావాల్సిన పరిహారం తీసుకోవాలన్నారు. సంవత్సరం క్రితం పరిహారం ఇచ్చిన సమయంలో పరిహారం తీసుకోని వారికి 9 శాతం వడ్డీతో పరిహారం ఇస్తామన్నారు. అంతకు ముందు పరిహారం తీసుకోని వారికి 15 శాతం పరిహారానికి కలిపి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ భూములు మార్కెట్ విలువ ఎక్కువగా వున్నాయని అంటున్నారని అయితే సర్వే సమయంలో వున్న రేట్ల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ లక్ష్మీనరసింహం, డిప్యూటీ తహశిల్దార్ అశోక్, మండల రెవెన్యూ ఇనస్పెక్టర్ రవితేజ, రాపూరు విఆర్‌ఓలు సందీప్, రాజేశ్వరీ పలువురు విఆర్‌ఓలు, రైల్వే లైను నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణం...కమనీయం...కోదండరాముని కళ్యాణం





**బుచ్చి ఏప్రిల్ 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కోనేటిమిట్టన కొలువైవున్న శ్రీకోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీకోదండరామస్వామి వారి కళ్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. అశేష భక్తజనవాహిని కళ్యాణం తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కళ్యాణవేదికపైన కోదండరామునికి ఒక వైపు సీతమ్మ తల్లి, మరొకవైపు లక్షణ స్వామి వుండగా స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. మహిళలు పెద్ద ఎత్తునస్వామి వారి కళ్యాణం తిలకించి పరవశించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు ,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామి వారి కళ్యాణం అనంతరం భక్తులు తలంబ్రాలు కోసం పోటీపడ్డారు . కళ్యాణం సమయంలో పెద్ద ఎత్తున మహిళలు యువకులు శ్రీరామనామని జపించారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, మురళీ దంపతులు ,జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంపతులు కళ్యాణం తిలకించారు. బెజవాడ నరేష్‌చంద్రారెడ్డి, బెజవాడ శ్రీనాద్‌రెడ్డి పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం స్వామి వారు ఉత్సవం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు. బుచ్చి సిఐ శ్రీనివాసు ఎస్‌ఐ సంతోష్‌రెడ్డి బందో బస్తు నిర్వహించారు.

**నేడు రథోత్సవం** స్వామి వారి రథోత్సవం ఉదయం కన్నుల పండుగగా జరగనుంది. రాత్రికి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. కార్యక్రమానికి భక్తులు విచ్చేసి స్వామి వార్లను అమ్మవార్ల దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని నిరా వ్యాహకులు పిలుపునిచ్చారు.

## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీచెన్నకేశవుడు



**వింజమూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** వింజమూరులోని యర్రబల్లిపాలెం నందు వెలసి ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి హనుమంత వాహనంపై ఊరేగారు. పాతూరు భక్తులు ఉభయ కర్తలుగా స్వామివారి పూజా కార్యక్రమాలకు సంబంధించి సామాగ్రిని భజంత్రీలు మంగళవాయిద్యాలు మధ్య శ్రీ చెన్నకేశవ జై చెన్నకేశవ నామాలతో ఆలయానికి చేరుకున్నారు. ఉభయదాతలు తెచ్చిన పూజా సామాగ్రితో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామివారిని సుగంధ పరిమళ పుష్పాలతో పుష్పమాలలతో అలంకరించి హనుమంతుని వాహనంపై ఉంచారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఊరేగింపు వేదికపై అధిష్టింపజేసి స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. భక్తులు ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో స్వామి వారు సేదతీరుతూ భక్తులను కటాక్షించారు. కాయకర్పూరం నైవేద్యాన్ని స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త గణపం సుదర్శన్‌రెడ్డిలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## కమనీయంగా కళ్యాణోత్సవం- నేత్రపర్వంగా రథోత్సవం

### - శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవం ముగింపు



**వింజమూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త** మండలం గుండెమడగల గ్రామంలో శుక్రవారం శ్రీ కోదండరామస్వామి కళ్యాణోత్సవం కమనీయంగా జరిగింది. నేత్ర పర్వంగా రథోత్సవం జరిపించారు. ముందుగా ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక అభిషేకములు, పూజా కార్యక్రమాలు జరిపించారు. ఆలయ ధర్మకర్త చీమల వెంకటరత్నారెడ్డి, వరలక్ష్మీ దంపతులు ఉభయదాతలుగా వ్యవహారించారు. ఉభయకర్తలుగా పెదకంటి రెడ్లు వ్యవహారించారు. ఆలయ అర్చకులు సుధాకర్ ఆధ్వర్యంలో స్వామివారిని అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి సర్వభూషణ అలంకృతులను గావించి కళ్యాణ వేదికపై అధిష్టింపచేశారు. శాస్త్రవిధిన కళ్యాణ తంతును నిర్వహించారు. కళ్యాణ ఘట్టంలో అతి ముఖ్యమైన జీలకర్ర బెల్లం ఘట్టాన్ని భక్తుల సమక్షంలో నిర్వహించి మంగళసూత్రధారణకు భక్తులను సమాయత్తం చేశారు. భక్తుల ఆనంద కేరింతల మధ్య మంగళసూత్ర ధారణ జరిగింది. ముత్యాల తలంబ్రాలను అర్చకులు పోశారు. భక్తులు సీతారామ కళ్యాణాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాములు స్వీకరించి పునీతులయ్యారు.

**నేత్రపర్వంగా రథోత్సవం:** సీతారాముల కళ్యాణం అనంతరం మధ్యాహ్నం స్వామివారి రథాన్ని సర్వహంగులతో సిద్ధం చేశారు. సీతారాములను రథంపై అధిష్టించి భక్తులకు తమ కరుణా కటాక్షములు ప్రసరించే విధంగా రథంపై ఉంచారు. రథాన్ని లాగేందుకు యువకులు పోటీ పడ్డారు. జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ రథాన్ని ముందుకు లాగుతున్నారు. శ్రీరామ భక్తితో రథం సునాయాసంగా ముందుకు సాగింది. భక్తులు స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం చెల్లించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు అంకనపల్లె ఓబుల్‌రెడ్డి ఇతర గ్రామ పెద్దలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కలిగిరి సీఐ పి.వెంకట్ నారాయణ, వింజమూరు ఎస్సై వీర ప్రతాప్ కలిగిరి ఏఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## బహుజన ఉద్ధారకులు మహాత్మా జ్యోతిరావు పూలే



**కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనకు మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి ప్రశంసనీయమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఒక ప్రకటనలో ఆయన చేసిన సేవలను కొని యాడారు. సామాజిక న్యాయ సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన యోధుడు అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన జ్యోతి రావు పూలే త్యాగాలు నేటి తరానికి ఆదర్శం కావా లన్నారు. మహిళా హక్కులతో పాటు బాల్య వివాహాల నిర్మూలన, వితంతు పునర్వివాహాల కోసం పాటు పడ్డ సంఘ సంస్కర్త ఆయనే అన్నారు. అసమానతలు లేని సమాజం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. పూలే ఆశయ సాధనకై కృషి చేయాలని , ఆయన అడుగు జాడల్లో నడవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం



కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తహసీల్దార్ నిర్మలా నందబాబా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి నెల ఈ సమావేశాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటర్ లిస్టుకు సంబంధించి మార్పులు, చేర్పులు తొలగింపులు ఏమైనా ఉంటే ఆ విషయాలను లిఖితపూర్వకంగా తన దృష్టికి తీసుకురావచ్చున్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన వారికి అవగాహన కల్పించి వారి ఓట్లు చేర్చుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా వారిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, వైసీపీ, బీఎస్పీ పార్టీలకు చెందిన ప్రతినిధులు ఉన్నారు.

## యువత వ్యాపార రంగాల్లో రాణించాలి



**నెల్లూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త–విద్య** యువత ఉద్యోగాల కోసం వేచిచూసి వారి భవిష్యత్‌ను వృధా చేసుకోకుండా వ్యాపార రంగాల్లో రాణించి ప్రయోజ కులు అవ్వాలని జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక మూడవమైలు సెంటర్‌లో పర్ఫెక్ట్‌స ట్యూషన్స్ ప్రారంభోత్సవంలోఆయన ముఖ్య అతిథిగా ఆపాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. యువతను వ్యాపారా, సంస్థల స్థాపలలో కూటమిప్రభుత్వం విరివిగా ప్రోత్సభిస్తూ అనేక రాయితీలను ఇస్తుందన్నారు. వ్యాపారాలతోపాటూ పాడి పరిశ్రమ, ఆక్వా, వ్యవసాయం వంటి వాటిలో కూడా ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, యువత ఆధిశగా ఆలోచనలు సాగించాలన్నారు. చిన్న పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు సైతం అందిస్తుందన్నారు. అధునాతన సౌకర్యాలతో మెట్రో నగరాలకు దీటుగా నగరంలో ఏర్పాటుచేసిన ఈ సలూన్‌ని అందరూ ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం నిర్వాహకులు గునుకులను శాలువాకప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, ప్రశాంత్, నరహరి, వసంత్, పార్టీ వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యవస్థలను వంచించిన ఘనుడు జగన్‌రెడ్డి



**కావలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** ప్రభుత్వ వ్యవస్థలను వంచించిన ఘనుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వైసిపి ఐదేళ్ల పాలనలో అరాచకాలు, దోపిడీలకు అడ్డూఅదుపూ లేకుండా పోయిందని, ప్రశ్నించినవారిపైదాడులు, విధ్వంసాలు చేశారని వీటన్నింటిని రచయిత ఈ పుస్తకంలో పొందుపరచారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృ ష్ణారెడ్డి తెలిపారు. కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో స్పెక్ట్రమ్ పబ్లిషర్స్ అధినేత మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో సామాజికవేత్త, పాత్రికేయులు డాక్టర్ డి.ఉదయ్‌కుమార్ రచించిన "వంచన" పుస్త కాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2019–24లో జరిగిన వైసిపి పాలన ఎలాసాగిందో రచయిత కళ్లకు కట్టినట్లు పొందుపరిచారు. జగన్‌రెడ్డి పాలనలో వ్యవసాయం, రైతులపై ప్రభుత్వం వ్యవహరించిన తీరు చాలా జుగుప్సాకరంగా ఉందన్నారు. వ్యవ సాయరంగాన్ని దివాళా తీయించిందన్నారు. రైతులకు ఉపయోగపడే పథకాలు అటకెక్కించాడని ఎమ్మెల్యే దగుమాటి దుయ్యబట్టారు. ఆర్‌బికె కేంద్రాలంటూ భక్షక కేంద్రాలను సృష్టించి రైతులు పండించిన పంటను దోచుకున్నారన్నారు. దోపిడీదారులను నియమించుకుని దోచుకున్నదాంట్లో తాడేపల్లి ప్యాలెస్‌కు కమీషన్లు వచ్చేలా చేసుకున్నారన్నారు. దళితులపై దాడులు, ఉద్యోగాలులేక యువకులు, అణగారినవర్గాలకు ఆకలిక ష్టాలు, అమరావతి విధ్వంసం ఇవి జగన్ తన పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిన దుర్మార్గాలని ఎమ్మెల్యే దగుమాటి విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో సాగించిన విధ్వంసంపై రచయిత "వంచన" పేరుతో పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి దిశగా రాష్ట్రం పరుగులు తీస్తుందన్నారు. పుస్తక రచయిత డాక్టర్ డి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ మొదటికాపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకు అందచేయడం జరిగిందన్నారు. రెండవ కాపీని కావలిలో ఎమ్మెల్యే దగుమాటి చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ పుస్తకాల ముద్రణకు టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవిచౌదరి ఆర్థిక సహకారం అందించడం జరిగిందని, ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టిడిపి కార్యాలయంలో పుస్తకాలను ఉచితంగా పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ఆయన సతీ మణి గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎఎంసి డైరక్టర్ తిరివీధి ప్రసాద్, స్పెక్ట్రమ్ గ్రూప్ అధినేత డాక్టర్ సూరినేనిమోహన్‌నాయుడు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వేలపై అలసత్వం వద్దు



**కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీల్లో ఇటీవల ప్రభుత్వం పలుసర్వేలకు ఆదేశాలు ఇచ్చిందని, వాటిని చేయడంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు అలసత్వం తగదని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మాట్లాడుతూ ప్రతి సర్వే ఇచ్చిన లక్ష్యాలను సకా లంలో పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల మూడవ శనివారం గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం పలు రకాల సర్వేలను పారదర్శకంగా చేపట్టాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. దీని ప్రకారం సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు వారికి కేటాయించిన ప్రాంతాల్లో ఈ సర్వే కార్యక్రమాన్ని సకాలంలో పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సర్వేల విషయంలో నిర్లక్ష్యం చేపే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా ఇంటి పన్నులు, కుళాయి పన్నుల వసూళ్లపై ప్రతి పంచాయతీ కార్యదర్శి తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం కేటాయించిన విధులు, బాధ్యతలను ప్రతి కార్యదర్శి సక్రమంగా నిర్వహించాలన్నారు. పంచాయతీల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

## అధికారులు మద్యం షాపులపై దాడులు

### ఇద్దరు అరెస్ట్ 16 మద్యం సీసాలు స్వాధీనం



**కోవూరు మార్చి 11 ప్రభాతవార్త.** కోవూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పాటూరు గ్రామంలో గురు శుక్రవారాల్లో అనధికార కంగా మద్యం మద్యం సీసాలు కలిగి ఉన్న ఇరువురి వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి 16 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని వారిద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని కోవూరు ఎక్సైజ్ సీఐ కిషోర్ తెలిపారు ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పాటూరు గ్రామంలోనే పలువురు మహిళలు తమ గ్రామంలో మద్యాన్ని అనధికారకంగా విక్రయిస్తున్నారని వాటిని ఆపివేయాలని తమకు ఫిర్యాదు చేశారన్నారు ఈ మేరకు శుక్రవారం దాడులు చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు కోవూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి గత సంవత్సరం అక్టోబర్ 1 నుంచి ప్రస్తుతం ఏప్రిల్ 11వ తేదీ వరకు 61 అనధికార మద్యం కేసులు 37 డ్రంకెన్ కేసులు మొత్తం 98 కేసులను ప్రస్తుతం నమోదు చేసి 98 మంది ముద్దాయిలను అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి 670 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు ఈ నేపథ్యంలో పాత నేరస్తులను 25 మందిని వారికిసంబంధించి న మండల తాసిల్దార్ ఎదుట ఆధారపరచి వారందరినీ బైండ్ ఓవర్ కూడా చేయడం జరిగిందన్నారు ఇప్పటివరకు 48 కళ్ళు దుకాణాలు తనిఖీ చేసి వాటికి సంబంధించిన శాంపిల్ తీసి రసాయ నకు పరీక్షకు పంపడం జరిగిందన్నారు సర్కిల్ పరిధిలోని కోవూరు, కొడవలూరు, విడవలూరు, అల్లూరు మండలాల్లో ఎక్కడైనా గంజాయి గానీ నాటు సారాయి గాని అనధికార మద్యం విక్రయాల గురించి ఏమైనా సమాచారం ఉంటే ఇన్స్పెక్టర్ సెల్ నెంబర్9440902524 సమాచారం ఇస్తే ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## ఆలయ భూముల కౌలు వేలం పాటలు పాటూరులోనే నిర్వహించాలి



**కోవూరు మార్చి 11 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం సంబంధించిన మా గాని కౌలు భూములు పాటూరు గ్రామం లో నేఅధికంగా ఉన్నాయని కౌలు వేలం పాటలు పాటూరులోనే నిర్వహించాలని రైతులు శుక్రవారం పాటూరుకు వచ్చిన దేవస్థాన ఎగ్జిక్యూటివ్ అధికారి సిహెచ్ వరప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా పలువు రైతులు మాట్లాడుతూ ఈ దేవస్థానం సంబంధించిన కౌలు భూములు సుమారు 10 ఎకరాలకు పైగా ఈ గ్రామంలో ఉన్నాయన్నారు అసలు భూములు ఇక్కడే ఉన్నా కౌలు వేలం పాటల మాత్రం ఇక్కడ నిర్వహించకుండా బుచ్చిలోనే నిర్వహిస్తున్నారు అన్నారు దీనికి సంబంధించి న్యాయవాది డి జనార్దన్ రెడ్డి ఈ కౌలు భూముల వేలం విషయాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు ఈ మేరకు ఆయన పాటలు గ్రామంలోనే వేలం పాటలు నిర్వహించాలని. సూచించారు ఈ మేరకు గత నెలలో వేలం పాటలు పెట్టాలని దండోరా వేసి పంపేట్లు వేసి మరలా ఆ తేదీని మార్చి ఏప్రిల్ 19వ తేదీ శనివారం బుచ్చిలో నిర్వహించాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు తప్పనిసరిగా ఆలయ భూములకౌలు వేలం పాటలను పాటూరు గ్రామం లోనే నిర్వహించాలని ఈ సందర్భంగా రైతులు ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి దృష్టికి తీసుకువచ్చారు ఈ విషయాన్ని ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్తారని ఈ సందర్భంగా ఈవో పేర్కొన్నారు

## ఆదర్శప్రాయులు జ్యోతిరావుపూలే



**నెల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త–విద్య :** బడుగు బలహీన వర్గాల అభ్యునతి కోసం పాటు పడి, తన జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శప్రాయులు మహాత్మాజ్యోతి రావుపూలే అని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని స్థానిక మినిబైపాస్‌లోని జ్యోతిరావుపూలేదంపతుల విగ్రహాలకు సుజయ్‌బాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాట్లాడుతు దేశం గర్వించదగిన గొప్ప సంఘ సంస్కతర్తల్లో పూలే దంపతులు తొలి వరుసలో ఉంటారని తెలిపారు. సామాన్యునిగా మెదలై, ఉద్యమ కెర టంలా ఎదిగిన జ్యోతిరావుపూలే దంపతులు జీవితచరిత్ర అందరికి స్ఫూర్తి దాయకమని, యువత వారి ఆశయ సాధనకోసం పాటుపడాలనికోరారు. నాయకు లుఅజయ్‌బాబు, నితీష్, రాము, భార్గవ్‌రాముడు, ఆనందరా వు, శ్రీనివాసులు, సుమంత్, బాలు, పాల్గొన్నారు.

## నేడు 4గంటల పాటు విద్యుత్ కోత



**కోవూరు, నవంబం8 ప్రభాతవార్త :** కోవూరు ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని కోవూ రు రూరల్, కోవూరు టౌన్, ఇనమడుగు ప్రాంతాల్లో 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి 12 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ మధు సూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా పై సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈ విష యాన్ని కోవూరు ట్రాన్స్‌కో సబ్‌డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు అవగాహన చేసుకుని సహకరించాలన్నారు. అత్యవసర విభాగానికి సంబంధించిన వారు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.